***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 10 అక్టోబర్, 2017.

## వామపక్ష నాయకుల అక్రమ అరెస్టుకు ఖండన.

శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టు నిర్వాసితులను పరామర్శించడానికి వెళ్లిన వామపక్ష నేతలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఈ రోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాజీ పార్లమెంటు సభ్యులు డా॥ మిడియం బాబూరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటరమణ, సిపిఐ(యం) జిల్లా నాయకులు సింహాచలం, రైతుసంఘం రాష్ట్రనాయకులు పి.నర్సింహారావుతో సహా 35 మందిని ఏడు రోడ్ల కూడలిలో అరెస్టు చేశారు. ఈ చర్యలను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

వామపక్షాల పర్యటనను భగ్నం చేయడానికి నిన్నటినుండే శ్రీకాకుళం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వామపక్ష నాయకులను 40 మందికి పైగా నిన్ననే అరెస్టు చేసి ఇచ్ఛాపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. అలాగే వైఎస్సార్ సిపి నాయకులు ధర్మాన కృష్ణదాస్‌ను హౌస్ అరెస్టు చేశారు.

ప్రభుత్వం ప్రజాతంత్రహక్కులను కాలరాస్తూ వంశధార నిర్వాసితులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసవారిని తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ అక్రమ అరెస్టులను ప్రజాతంత్రవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | |
|---|---|---|
| **(జెల్లి విల్సన్)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |